నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# ఆదిలాబాద్
బుధవారం 29 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 29, 2023 | ADILABAD | పేజీలు : 12 PAGES



కడెం : ప్రచారంలో మాట్లాడుతున్న ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్



బోథ్‌లో రోడ్ షోలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్న



# గులాబీ గెలుపు ధీమా

## ప్రచారంలో దూసుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థులు

మధ్య పేజీలో

### జోగు రామన్న, అనిల్ జాదవ్‌లకు అడుగడుగునా నీరాజనం..

- మూడు నెలలుగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఓట్ల అభ్యర్థన
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రధాన అస్త్రాలుగా విస్తృత ప్రచారం
- టాప్ గేర్‌లో కారు.. చతికిల పడ్డ ప్రతిపక్షాలు..
- కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'లకు బ్రహ్మరథం
- మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రోడ్‌షోతో జోష్
- చివరి రోజు హోరెత్తిన ప్రధాన రహదారులు

### ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి జోరుగా క్యాంపెయిన్ చేశారు. మూడు నెలలకుపైగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి స్పీడ్ పెంచారు. గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కారు టాప్‌గేర్‌లో దూసుకుపోగా.. ప్రధాన ప్రతిపక్ష పార్టీలు చతికిల పడ్డాయి. సీఎం కేసీఆర్ నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రోడ్ షోలకు జనం పోటెత్తారు. కాగా.. ప్రచారం చివరి రోజైన మంగళవారం అభ్యర్థులు భారీ జనంతో ర్యాలీలు నిర్వహించడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. ఆదిలాబాద్‌లో జోగు రామన్న, బోథ్‌లో అనిల్ జాదవ్ ప్రచారానికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. ప్రజల నుంచి భారీ స్పందన లభించించడంతో గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

*- ఆదిలాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*

---

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. రైతన్నకు వెన్నుపోటే..

**హస్తం పార్టీ మమ్ముల పగబట్టినట్లే చేస్తున్నది**

- ధరణి రద్దు చేస్తే ఎలా ? కరెంటిచ్చుడు తగ్గిస్తే ఎవుసమెట్లా చేసుడు
- పచ్చబడ్డ భూములన్నీ బీళ్లుగా మారుతయి
- పంటలు పండక భూముల ధరలు పడిపోతయి
- ఉపాధి పోయి అడ్డా కూలీకి పోవాల్సి వస్తది
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏ రైతును కదిలించినా ఇదే మాట

**"దశాబ్దాల కాంగ్రెస్ పాలన చూసినం.** దరిద్రపు బతుకులు వెళ్లదీసినం. ఆరుగాలం కష్టపడినా అప్పులకు సరిపోక ఎవుసం ఇడిసిపెట్టినం. పట్టణాలకు పనులకు పోయినం. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సాగును పండుగ చేసిండు. చెరువులను బాగు చేయించి పుష్కలంగా నీళ్లిస్తుండు. 24 గంటల పాటు కరెంటిస్తండు. ధరణితో భూములకు రక్షణ కల్పించిండు. రంది లేకుంట పంటలేసుకొని మంచిగ బతుకుతున్నం. ఇగ ఇప్పుడు ఎన్నికలొచ్చినయని గా కాంగ్రెసోళ్లు వచ్చి మమ్ముల పరేషాన్ చేస్తున్నరు. నోటికొచ్చింది చెబుతున్నరు. మళ్లా మా బతుకులను ఆగం చేద్దామని చూస్తన్రు. మూడు గంటల కరెంటిస్తే పంటలెట్లా పండుతయి. ? 10 హెచ్‌పీ మోటర్లకు డబ్బులెవ్వలిస్తరు. ? ధరణి తీసేస్తే మళ్లా దళారులదే కదా రాజ్యం. గాళ్లను నమ్మితే పచ్చబడ్డ భూములన్నీ మళ్లా బీళ్లుగా మారుతయి. ధరలన్నీ పడిపోతయి. ఉపాధి లేక అడ్డా కూలీకి పోవాల్సి వస్తది.'' అంటూ కాంగ్రెస్ గ్యారంటీ లేని హామీలపై రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. 'హస్తం'కు ఓటేస్తే.. వెన్నుపోటు తప్పదంటున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎవ్వరిని కదిలించిన ఇలా చేతిపార్టీపై మండిపడడం కనిపించింది.

*- ఆదిలాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*

-12లో..

